

ఏడవ భాగము

నాయకుడి పెళ్లాం, మొగుడితో ఏదో గునిసింది. అతను గింజుకున్నాడు. ఆమె వదలలేదు. కోపంగా ఏదో అరచి వెళ్ళి దూరంగా కూర్చుంది. నాయకుడు ఆమె దగ్గరకు వెళ్ళి ఏదో చెప్తున్నాడు. ఎంత తంటాలుపడ్డా ఆ భాష మాకు అర్థం కావటం లేదు.

ఆ నాయకుడు మళ్ళీ చెప్పాడు. ఇద్దరు మనుషులు నా దగ్గరకొచ్చారు. చొక్కా పట్టుకుని లాగారు. చిరిగిపోయేట్లుంది.

ఏంకావాలని సైగ చేస్తూ అడిగాను.

తీసెయ్యమన్నారు. వాళ్ళను దూరంగా వుండమని, కట్లు విప్పించుకుని చొక్కా తీశాను. పాంటు కూడా తీసెయ్యమన్నారు. తప్పేట్లులేదు నాగట్టి తీసిపారేశాను. ఐనా, డ్రాయరున్నాయి.

అదికూడా తీసెయ్యమన్నారు. నాకు వాళ్ళముందు

ముండి మొలతో నిలుచునేందుకు సిగ్గేసింది. కాని చెప్పినట్లు చెయ్యకుంటే ఏం గొడవ చేస్తారోనన్న భయంతో అవికూడా తీసేశాను.

నన్ను తీసుకెళ్ళి మళ్ళా తీగలతో చెట్టుకు కట్టేశారు.

నాయకుడి పెళ్ళాం నా దగ్గరకొచ్చింది. ఎర్రటి నా శరీరం కేసి తదేకంగా చూడసాగింది.

వేలితో నా గుండెలమీద తాకిచూసింది.

నాకు చచ్చేంత సిగ్గేసింది.

ఈలోగా వాళ్ళు డెల్లానుకూడా నగ్నంగా నిలుచుండబెట్టారు.

నా దగ్గరనుండి డెల్లావైపు నడిచింది. డెల్లా తొడల్ని, రొమ్ముల్ని, భుజాల్ని తదేకంగా తాకుతూ, దువ్వుతూ, చూస్తూ ఐదునిముషాలు గడిపింది. ఆ తర్వాత భర్తదగ్గరకు వెళ్ళి ఏదో చెప్పింది.

అతను పెద్దగా నవ్వాడు.

లేచి నా ముందు కొచ్చాడు. చేతులు త్రిప్పుతూ, ఆడిస్తూ సైగలుచేస్తూ ఏమేమో చెప్పాడు. ఆ తర్వాత అనుచరుల్ని వెంటపెట్టుకొని అడవిలోకి దారితీసాడు. మగ వాళ్ళంతా వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళగానే ఆడవాళ్ళంతా వెలుపలికొచ్చారు. మొత్తం పదిమందికూడా లేరు. యాభైమందికి పదిమంది.

అంటే వీళ్ళల్లో ఒక్కో మగవాడికి ఒక్క ఆడదన్న నియమం వుండ వుండదనిపించింది. నాయకుడికి మాత్రం ఒక్కతెను వదలి మిగిలిన వాళ్ళను అంతా ఇష్టమొచ్చినట్లు అనుభవిస్తుంటారు.

“మనల్నేం చేస్తారు వీళ్ళు?” అడిగింది డెల్లా, బాగా సిగ్గుపడిపోతూ.

"వాడేదో చెప్పి వెళ్లాడు. నాకు అర్థంగాలేదు" అన్నాను.

"ఇలా బట్టలువిప్పి కట్టివేయడం ఎందుకు. ఆ నాయకుడి పెళ్లాం ఎందుకలా పరిశీలించి వెళ్ళింది?"

"వాళ్ళంతా నల్లగావున్నారు. మనం ఎర్రగావున్నాం. అదికూడా వీళ్ళకి విచిత్రంగా వుండివుంటుంది."

"మనల్ని చంపుకుని తింటారా?"

"తిన్నా విచిత్రం లేదు. వీళ్ళకు అలాంటి అలవాట్లున్నాయి" అన్నాను.

"మనం తప్పించుకునే మార్గమేమన్నా తోస్తుందా" అడిగింది డెల్లా.

"మన తుపాకులు వాళ్ళదగ్గరున్నాయి. అవి చిక్కించుకుంటే వాళ్ళను మనం బానిసలుగా వాడుకోవచ్చు" అన్నాను.

ఆడవాళ్ళంతా మా చుట్టూ గుమిగూడారు. అంతా మంచి యవ్వనంలో వున్న వాళ్ళే. ముసలివాళ్ళొక్కరూ లేకపోవడం నాకు విచిత్రంగా తోచింది. పసిబిడ్డలుకూడా ఎవ్వరూలేరు. విచ్చలవిడిగా తింటూ, తిరుగుతూ సెక్సు అనుభవిస్తుండే వీళ్ళల్లోకడుపుతోవున్న ఆడదికూడా కనీసం ఒక్కతికూడా కనుపించకపోవడం నన్నాశ్చర్యంలో ముంచెత్తింది.

ఆడంగులు నన్నూ, డెల్లానూ, చేతుల్తో తాకుతూ, నానాచేష్టలు చేస్తూ ఏమోమో చెప్పుకుంటూ నిలుచున్నారు.

నాయకుడి పెళ్లాం ఏదో చెప్పింది. అందరూ దూరంగా వెళ్లారు. ఏం జరగబోతుందో నా కర్థంకాలేదు.

ఆమె నా దగ్గర కొచ్చింది. మిగిలినవాళ్ళు దూరంగా వున్నారు. నన్ను, చెట్టునూ కలిసి పట్టుకుంది ఘట్టిగా.

రాళ్ళలాంటి రొమ్ములు నా గుండెలకు గుచ్చుకున్నాయి.

భుజంమీద కొరికింది. ఆమె పళ్లు అరంగుళాల లోతుకు దిగాయి.

'అమ్మా' అని పెద్దగా అరచాను. నా కళ్లు నీళ్ళు క్రమ్మాయ్. ఆ బాధకు వొళ్ళంతా వొణికిపోయింది.

ఆమె విచిత్రంగా నాకేసి చూసింది. ఆడవాళ్ళంతా ముసిముసిగా నవ్వసాగారు.

ఆమె తన మొలకున్న ఆకుల్ని విప్పి దూరంగా పెట్టింది. మళ్ళీ దగ్గరకొచ్చింది. అప్పటికామె ఎందుకలా నాపైన పడుతుందో అర్థమయింది.

భాష ఏదయినా, మనిషెక్కడ పుట్టినా, నాగరికత పెరిగినా, తరిగినా, కోరికల రూపం, భావం ఒక్కటే.

డెల్లా ఈ గొడవ చూడలేక కళ్లుమూసుకుంది.

నాయకుడి పెళ్లాం దగ్గరికంటూ వచ్చింది. ఆమె తొడలు నా తొడలకు తగిలాయి. చేతులు భుజాలపైన పడ్డాయి. నడుం నడుంకు ఆనింది.

కుడికాలు మెల్లగా వంచి, పైకెత్తి మడచాను. మోకాలితో బలంగా ఒక్కతన్ను తన్నాను.

దెబ్బకు దూరంగా వెళ్ళి వెల్లకింతలా పడింది.

దూరంగావున్న ఆమె మనుషులు ఇది గమనించారు. వడివడిగా వచ్చి ఆమెను పట్టుకుని పైకి లేవనెత్తారు. ఆమె దెబ్బతిన్న పులిలా నాకేసి చూసింది.

లేచి నిలుచుంది. పెద్దగా అరుపులు పెట్టింది. నామీదకు దూకబోయింది. వాళ్ళంతా ఆమెను పట్టుకున్నారు ఘట్టిగా. వెనక్కి లాక్కుపోయారు.

నవ్వుకున్నారు జరిగిన దానికి.

"ఎందుకలా చేశావ్! అది దాని మొగుడితో చెపుతుందేమో తన్నావని" అంది డెల్లా నాతో.

"చెప్పనీ! ఇష్టంలేనిపని ఎలా చెయ్యడం. అయినా రక్తంకారేట్లు కోరికింది" అన్నాను.

"ఏది తెలిసినా తెలీకున్నా, ఇదిమాత్రం తెలుస్తుంది మనుషులకు" అంది డెల్లా.

"అదే నాకు విచిత్రంగావుంది. వీళ్లు సామాన్యంగా పరాయిజాతితో కొన్ని అనుభవాలకు సిద్ధపడరు. ఈమె ప్రవర్తన వింతగావుంది. ఇంతకుముందు మనతోటి ఫారినర్స్‌తో అనుభవం పొంది వుండాలి_ అదీ మొగుడికి తెలీకుండా. లేకుంటే నన్ను చూచింది మొదలు ఎక్సయిట్ అవుతూనే వుంది" అన్నాను.

"మిగతా ఆడవాళ్లు చెప్పరా?"

"ఏమో! అంత రహస్యంగా ఉంచుదామనుకున్నారేమో?"

"మనం ప్రాణాలతో బయటపడే అవకాశముంటే నువ్వామెను అనుభవించినా నేను తప్పుపట్టను. అమాటే చెప్దామనుకున్నాను ఇంతకుముందునుంచి" అంది డెల్లా.

నేనేం మాట్లాడలేదు. ఆలోచనతో బుర్ర వేడెక్కిపోసాగింది.

కాలం మెల్లగా నత్తనడక నడుస్తోంది ముందుకు.

మిట్టమధ్యాహ్నం ఎండ మండిపోతున్నా, చెట్టుక్రింద ఉండటంవల్ల నాకు చల్లగానే వుంది. కానీ నన్ను కట్టివేసిన తీగలు చేతులు కదలించినప్పుడల్లా శరీరానికి గీచుకుని బాధపెడుతున్నాయి. ఆ తీగలకు ముళ్ళులాంటివేవో ఉన్నాయి.

ఆకలికూడా ప్రారంభమయింది. మేము తెచ్చుకున్న పాకెట్ వాళ్లేలాగేసుకున్నారు.

"ఆకలిగావడంలేదూ!" అడిగాను డెల్లాను.

"అవుతూంది. ఏం లాభం?" అంది నిరాశగా.

ఖైదీగా బ్రతకకూడదన్న నిశ్చయంతో, ప్రభుత్వపు ఖైదులోంచి ప్రాణాలకు తెగించి, పారిపోయి వచ్చాను. అడుగడుగునా ఎవరికో ఒకరికి ఖైదీగా చిక్కిపోతూనే ఉన్నాను. అక్కడ ప్రాణంపోతుందన్న భయంలేదు. కానీ తప్పించుకొచ్చాక దినదినగండం నూరేళ్ళ ఆయుష్షులా తయారయింది నా పరిస్థితి.

ఆకలి సంగతెలావున్నా దప్పిక ఎక్కువయింది. ఎండ ఎక్కువగా ఉండటం, గాలిలో తేమ లేకపోవటం, నిలువ గాళ్ల సేవ చేయడం, నన్ను క్రుంగదీస్తున్నాయి.

లోనికి వెళ్లిన ఆడవాళ్లెవరూ మళ్ళీ వెలుపలకు రాలేదు. ఎవరన్నా వస్తే కాసిని నీళ్లు తెచ్చిపెట్టమందామనుకుని కాచుకున్నాను. ఎవ్వరూ వచ్చేజాడ కనపడలేదు.

ఇక లాభంలేదని నేనే పెద్దగా అరచాను. ఆ కేక వినిపించిందో లేదో గానీ, ఎవ్వరూ రాలేదు.

రెండు నిముషాలాగి మళ్ళీ పెద్దగా పొలికేక పెట్టాను.

రెండో కేక వినిపించినట్లుంది. లోపల్నుండి నాయకుడి భార్య వెలుపలకువచ్చి మా కేసి చూసింది.

ముందుకు నడచివచ్చి, నాకు కొద్దిదూరంలో నిలుచుంది.

ఎందుకరుస్తావన్నట్లు చేతులు త్రిప్పింది.

ఆకలవుతోందని సైగచేసి చెప్పాలనుకున్నాను. కానీ చేతులు కట్టివేసి వున్నాయి. నా అవసరం ఆమె కెలా చెప్పాలో అర్థంకాలేదు.

ఆమెను దగ్గరకు రమ్మని కళ్ళలో సైగ జేశాను. కదలి నాముందుకొచ్చిందామె. ఆకలవుతున్నట్లు పొట్టకేసి చూపించాను కళ్లతోనే.

అర్థమయిందో, లేదో గాని ఏదో చెప్పింది. ఆ భాష తెలీలేదు.

లోనికి చకచక నడచివెళ్ళింది. మేము కట్టి తెచ్చు కున్న పాకెట్ తెచ్చి విప్పింది. అందులోంచి బ్రెడ్ తీసింది. కాగితం వేరుచేసి లోనున్న ముక్కల్ని రెండుతీసి నోట్లో పెట్టుకుంది. కాసేపు నమిలి అసహ్యించుకుంటూ ఉమ్మేసింది. మిగిలింది తెచ్చి నానోట్లో పెట్టింది. మెల్లగా నమలసాగాను.

డెల్లా నావైపు ఆశగా చూసింది.

ఆమెకూ డా రెండుముక్కలిమ్మనట్లు కళ్ళతోనే సైగ జేశాను. నాయకుడిభార్యకు నేను చెప్పింది అర్థమయినా గమనించనట్లుగానే నిలుచుంది. నేను తినడం పూర్తి చేశాను. ఇంకొన్ని ముక్కలు నానోట్లోపెట్టింది. చాల న్నాను.

తెచ్చిన పాకెట్ తిరిగి లోనికి తీసుకెళ్ళింది. వెదురు బొంగులాంటి దాంట్లో నీళ్లు తెచ్చి నా నోటిముందు పెట్టింది తాగమన్నట్లు. ఆమె అభిప్రాయం అర్థంచేసుకుని తాగాను.

కావాలనే ఆమె డెల్లాకు ఏమీ ఇవ్వడంలేదు. నాకు చాలా బాధగా వుంది. వెదురుగొట్టంతీసి దూరంగా పారే సింది.

ఆడవాళ్ళకు ఒకరిని చూస్తే మరొకరికి గిట్టదనే నానుడి ఇక్కడా నిజమయినందుకు, నవ్వాలో, డెల్లా ఆకలితో దాహంతో అల్లాడిపోతున్నందుకు ఏడవాలో తెలియలేదు.

నాయకుడిభార్య నడుంచుట్టూవున్న ఆకుల్ని మళ్ళీ తప్పించింది. నా దగ్గరగా వచ్చింది. తన శరీరాన్ని, నాకేసి అదుముకుంది. చేతులతో నన్ను కౌగలించుకుంది. ఈ సారి నేను అభ్యంతరం చెప్పలేదు.

నానుండి దూరంగా జరిగింది నాయకుడిపెళ్ళాం. కట్లు చకచక విప్పింది. చెయ్యిపట్టుకుని గుడిసెవేపు రమ్మంటూ

లాగింది. వెనక్కి చూడకుండా వెంటవెళ్లాను. లోని కెళ్లాం.

నేను గదంతా కళ్ళతోనే సర్వే చేశాను. మా తుపాకులు మూలగావున్నాయి. మేము తెచ్చుకున్న ఫుడ్ పాకెట్ కూడా అక్కడేవుంది.

నేను ఒక్క ఉదుటున వెళ్ళి మూలనున్న తుపాకులను తీసుకున్నాను. ఫుడ్ పాకెట్స్ బట్టలుకూడా తీసుకున్నా. ఆమె నేను ఏంచేస్తున్నదీ గమనించింది. పెద్దగా కేకలు పెట్టింది. బిలబిలమంటూ చుట్టూవున్న గుడిసెలోంచి ఆడవాళ్లొచ్చారు. అందరు గుమ్మానికి అడ్డంగా నిలబడ్డారు. నాయకుడి పెళ్ళాంకూడా వెళ్లి వాళ్లముందు నిలబడింది.

ఒక తుపాకీ తీసి భుజానికి తగిలించుకున్నాను. రెండోది వాళ్ళ కేసి గురిపెట్టాను.

వాళ్లు ఏదో అరుస్తూ చెప్పారు. నా కర్థంకాలేదు. వాళ్ళ చేతో చేసే సైగల్ని బట్టి తుపాకులు అక్కడ వదిలి వెలుపలకు రమ్మంటున్నారని అర్థం చేసుకున్నాను.

అందర్నీ అడ్డం తప్పుకోమని, లేకుంటే నిలువునా కాల్చిపారేస్తానని సైగ చేసి చెప్పాను. వాళ్ళకు అర్థమయినట్టులేదు.

అసలు తుపాకీ మనుషుల్ని చంపుతుందో లేదో కూడా వాళ్ళకు తెలీదనిపించింది. నాదగ్గరున్న ఆయుధం తడాఖా చూపిస్తే తప్ప నన్ను వెలుపలకు వెళ్ళనివ్వరన్న విషయం విశదమైంది.

నాకు అనవసరమైన ప్రాణహింసన్నా, అమాయకులను హత్య చెయ్యాలన్నా ఇష్టం వుండదు. కానీ ఇప్పుడు ఒకర్ని చంపక తప్పదు.

భగవంతుడికి మనస్సులోనే క్షమాపణ చెప్పుకుని తుపాకీ గురిపెట్టి కాల్చాను. గుంపులోని ఒక మనిషికి

గుండుదెబ్బ తగిలింది. 'అబ్బా' అని పెద్దగా అరచి కూలి పోయింది. అందరూ ఆమెచుట్టూ చేరారు. వాళ్ళ కళ్ళ ముందే కాళ్ళు చేతులూ గిలగిల కొట్టుకుని కాసేపు గింజు కుని చచ్చిపోయింది.

అందర్నీ దూరంగా పొమ్మని అరచి చెప్పాను చేతు లూపుతూ.

వెంటనే అందరూ గుమ్మం దగ్గరనుండి కదలిపోయారు.

నేను తిన్నగా వెలుపలి కొచ్చాను. పరుగెత్తుకొని పోయి డెల్లా కట్లు విప్పాను.

"ఏం లోపలేమయింది?" అడిగింది డెల్లా తీగల్ని దూరంగా పారేస్తూ.

"త్వరగా పద! మనం ఆపదలో వున్నాం. ఇక్కడ్నుంచి దూరంగా వెళ్ళిపోవాలి!" అన్నాను, బట్టలు వేసుకుంటూ. డెల్లాకూడా క్షణంలో బట్టలు తొడుక్కుంది.

ఇద్దరం చెట్లల్లోపడి స్పీడుగా పరుగెత్తాం. ఎటు పోతున్నామో, ఎందుకు పోతున్నామో అర్థంలేనట్లు పరుగు పెట్టాం. ఒక మైలుపోయాక ఆగాం. ఫుడ్ పాకెట్ డెల్లా కిచ్చి తినమన్నాను. చెట్టు నీడన కూర్చుని తినింది.

తాపీగా జరిగిందంతా చెప్పాను.

అంతా విని "ఆ నాయకుడు, వాడి ముఠా తిరిగిరాగానే అసలు సంగతి తెలుసుకొని మనకోసం వేట మొదలెడు తారు. ఈమారు చిక్కామంటే చితకబాదుస్తారు బరి సెలతో" అంది నిరుత్సాహంగా.

"ఇప్పుడు మనదగ్గర తుపాకులున్నాయి. దగ్గరకొచ్చా రంటే కాల్చిపారేస్తాం. ఒక్కడ్ని చంపామంటే కాలికి బుద్ధి చెప్తారు" అన్నాను.

"ఏమో?" అంటూ చుట్టూ చూసి "దాహంగా వుంది. ఇక్కడేమైనా చుట్టుప్రక్కల నీళ్ళు దొరికే అవకాశం

వుంటుందా?'' అంది.

"చూద్దాం పద!'' అంటూ లేచాను.

"నువ్వెళ్ళి చూడరాదు. నాకు కాళ్ళు పీకుతున్నాయి''
అంది డెల్లా.

అలా ఆమెను ఒంటరిగా వదలిపోవడం ఇష్టంలేదు.
నేనటు వెళ్ళగానే ఆ ముఠా వెళ్ళేవరన్నా వచ్చారంటే
ఆమె మళ్ళీ చిక్కిపోతుంది.

నా భయం అనుమానం వ్యక్తం చేశాను. తుపాకీ తన
కిస్తే చాలంది. అలాగే ఇచ్చాను. అయినా ఆమెను
ఒంటరిగా వదిలి వెళ్ళేందుకు మనస్కరించలేదు. ఆమెను
మెల్లగా లేవదీసి నడిపించుకుంటూ బయలుదేరాను. చెట్ల
చాటున, పరిశీలించి చూస్తూ పోయాను. ఎక్కడా నాకు
నీళ్ళున్న జాడ కనిపించలేదు.

అప్పటికి అర మైలు పైగా నడిచాం.

డెల్లా తను ఇంక ఒక్క అడుగు ముందుకు వెయ్య
లేనంటూ చప్పలా కూలిపోయి కూర్చుంది. నేను ఆమె
వెంట కూర్చున్నాను. నా తొడపైన తలపెట్టుకుని పడు
కుంది డెల్లా.

ఎవరైనా వస్తారేమోనని చెవులు రిక్కించి వినసాగాను.
మమ్మల్ని బందీలుగా పట్టుకెళ్ళిన గుంపు అడవిలోంచి తిరిగి
సాయంత్రందాకా రారన్న ధైర్యంవుంది నాకు. ఈలోగా
ఈ దీవిలోంచి తప్పించుకునే మార్గం చూసుకోవాలి.
వాళ్లొచ్చిందాకా వుంటే అనవసరంగా వాళ్ళ ప్రాణాలు
తీయడమూ, మా ప్రాణాలు పోగొట్టుకోవడమూ లాంటి
విపరీతాలు జరుగుతాయి. అలా జరగనివ్వ దలచుకో
లేదు.

—(సశేషం)